అప్పన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారిని చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు తదితరులు దర్శించుకున్నారు. ప్రోటోకాల్ ఏఈఓ రాంబాబు, సూపరింటెండెంట్ త్రిమూర్తులు పూలమాల అందజేసి ఘన స్వాగతం పలికారు. తొలుత ఆయన కప్ప స్తంభం ఆలింగనం చేసుకున్నారు. పిదప తమ గోత్ర నామాలతో స్వామివారికి సంకల్పం చెప్పించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. ఏఈఓ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేసారు.

మధురవాడలో భారీ భూ దోపిడీ...!

- రేవల్లపాలెం రోడ్డు సర్వే నంబర్ 214లో 1.29 సెంట్లు ప్రభుత్వ బంజరు భూమి కబ్జా
- ప్రభుత్వ భుమిపై పట్టు వదలని ఆక్రమణదారులు
- రాజీ పడ్డ రేవల్లపాలెం నాయకులు
- అధికార ప్రతిపక్ష పార్టీ నేతల కుమ్మక్కు
- రద్దయిన నకిలీ పట్టాలతో రేకులషెడ్లు నిర్మాణం
- సుమారు రూ.20 కోట్ల భూ కబ్జాకు స్కెచ్
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
- ఈ స్థల ఆక్రమణపై సిట్ నివేదిక ఏమైనట్టు..?

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాచరిక పాలనలో రాజ్యాలు పంచుకున్నట్లు ప్రభుత్వ బంజర భూమిని అధికార, ప్రతిపక్ష పార్టీ నేతలు కలిసి పని చేసుకున్న తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీలు వేరైనా ప్రయోజనాలు ఒక్కటే లక్ష్యంగా భుజం భుజం కలిపి ఒకటయ్యారు. జాతీయ రహదారికి సమీపంలో పీఎం పాలెం పోలీస్ స్టేషన్ ప్రక్కన రేవలపాలెం రోడ్డులో దర్జాగా సాగుతున్న ఈ కబ్జాకు సూత్రధారులు ఎవరు? అసలు అక్కడ ఏం జరుగుతుంది అన్నదానిపై విశాలాంధ్ర క్షేత్రస్థాయిలో పరిశీలించింది. మధురవాడ సర్వే నంబర్ 214లో ఉన్న ఎకరా 29 సెంట్లు ప్రభుత్వ భూమి ఉంది. ఈ స్థలంలో కొంత భాగం స్థానిక ప్రజల అవసరార్థం పార్కుకు కేటాయించారని, ఇంకొంత భాగం ఈడబ్ల్యూఎస్ సర్వే నంబర్ 73/99పై మంజూరైన పునరావాస కాలనీకి మాస్టర్ ప్లాన్ 60 అడుగుల రోడ్డుకు కేటాయించగా, మరి కొంత భాగం మిగిలి ఉందని స్థానికులు చెబుతున్నారు. అయితే ఖాళీగా దర్శనమిస్తున్న ఈ స్థలంపై కన్నేసిన ఆక్రమణదారులు రహదారి సైతం లేకుండా నకిలీ పట్టాలతో ఆక్రమణకు ఒక వర్గం ప్రయత్నిస్తే, మరో వర్గం దానిని వ్యతిరేకించి ఆక్రమణ అడ్డుకొని అర్హులైన పేద ప్రజలకు ఆ స్థలంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు కూడా చేశారు. ప్రస్తుతం మధురవాడ సర్వే నం. 214లో సుమారు 20 కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభత్వ స్థలంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న రేకుల షెడ్డు నిర్మాణాలతో ప్రభుత్వ భూమి ఆక్రమణ తాజా పరిస్థితికి అద్దం పడుతుంది. సుమారు 8 ఏళ్ల క్రితమే ఈ భూమి ఆక్రమణకు పథకం వేసినప్పటికీ రేపల్లపాలెం గ్రామస్తుల అంతర్గత విభేదాలతో ఫిర్యాదులు చేసుకోవడంతో, పలు పత్రికలు సైతం ఆక్రమణల పై వార్తలు ప్రచురించడంతో ఈ ఆక్రమణలకు తాత్కాలికంగా తెరపడింది. రూరల్ తహశీల్దార్ ప్రభుత్వ భూమి అంటూ హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. అప్పట్లోనే ఇక్కడ అనధికారికంగా నిర్మించ తలపెట్టిన పునాదులను తొలగించి, తప్పుడు పత్రాలతో పొందిన విద్యుత్తు కనెక్షన్లను తొలగించడం వంటి చర్యలను అప్పటి రెవెన్యూ యంత్రాంగం చేపట్టడం విశేషం. తాజాగా మళ్లీ ఈ భూమిలో రేకుల షెడ్లు నిర్మాణం చకచక జరగడంతో, రెవెన్యూ అధికారులు, జీవీఎంసీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో తీవ్ర ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ బంజరు భూమి ఆక్రమణపై రేపల్లపాలెం గ్రామ అధికార, ప్రతిపక్ష పార్టీ నేతలు రాజీ పడి డీల్ కుదుర్చుకున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం. 2017 సంవత్సరం నుండి ప్రయత్నించి అంతర్గత పోరు వల్ల రచ్చకెక్కి విఫలమౌతూవస్తున్న వారికి గత వైసీపీ ప్రభుత్వంలో కూడా అవకాశం కుదరలేదు. టీడీపీ కూటమి ప్రభుత్వం రావడం ఇక్కడ 2017లో ఎమ్మెల్యేగా ఉన్న గంటా శ్రీనివాసరావు ప్రస్తుత ఎమ్మెల్యేగా ఉండటం వీరికి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. మరోమారు తమ అదృష్టాన్ని పరీక్షించుకునే పనిలో భాగంగా చకా చకా

రేకుల షెడ్లు నిర్మాణాలు చేపట్టి ల్యాండ్ పొజీషన్ సంపాదించాలని భావిస్తున్నారు. గతంలో అడ్డుపడిన వారెవరు ప్రస్తుతం అటువైపు కన్నెత్తి చూడకపోవడం, స్పందించక పోవడంతో రేవల్లపాలెం నాయకులు రాజీ పడ్డారా అన్న అనుమానం అధికమైంది. రద్దయిన పట్టాలతో రాద్ధాంతం చేస్తున్న వీరి వైఖరిపై రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో తీవ్ర ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. నకిలీ పట్టాలతో న్యాయస్థానాన్ని సైతం బురిడీ కొట్టించగల సమర్థులు ఈ భూ ఆక్రమణదారులు. సుమారు మూడు దశాబ్దాల క్రితం ఇచ్చిన పట్టాలు ఇప్పుడు చలామణిలోకి తేవాలని చూడటం వారి స్కెచ్‌కు కారణంగా తెలుస్తుంది.

కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమి కళ్ళ ఎదుట కబ్జా జరుగుతున్నా స్థానిక విశాఖ రూరల్ తహశీల్దార్ సిబ్బంది గానీ, జీవీఎంసీ సిబ్బంది గానీ సరైన రీతిలో స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. తాజాగా అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు కుమ్మక్కై మరోమారు రంగంలోకి దిగడంతో ఆ స్థలంలో రేకుల షెడ్ల నిర్మాణాలు జోరందుకున్నాయి.

ఫిర్యాదులు ఉన్నా పట్టించుకోని అధికారులు

మధురవాడ బక్కన్నపాలెం 80 అడుగుల రోడ్డు పక్కన ప్రభుత్వ బంజరు 1.29 ఎకరాల భూమి సర్వే నెంబర్ 214, రేవల్లపాలెం గ్రామానికి చెందిన నాగోతి వెంకట్రావు అనే వ్యక్తి, అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు, రాజకీయ వ్యక్తులు తప్పుడు పట్టాతో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారు. కావున విచారణ జరిపి చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ పి. సాయి మోహన్ అనే వ్యక్తి కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మధురవాడ బక్కన్నపాలెం 80 అడుగుల రోడ్డు పక్కన ప్రభుత్వ బంజరు 1.29 ఎకరాల భూమి సర్వే నెంబర్ 214, రేవల్లపాలెం గ్రామానికి చెందిన నాగోతి వెంకట్రావు అనే వ్యక్తి, అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు రాజకీయ వ్యక్తులు, తప్పుడు పట్టాతో కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని, ఈ యొక్క సమస్యపై గతంలో కూడా పలుమార్లు ఫిర్యాదులు చేయడం జరిగిందని, కానీ అధికారులకు సమస్య విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ఫిర్యాదుదారుడు వాపోయారు.

విద్యా శాఖా మంత్రిని కలిసిన అప్సా

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖపట్నం టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర విద్యా శాఖా మంత్రి నారా లోకేష్‌ని మర్యాద పూర్వకంగా కలిసి ఫార్మ్ 1పై ఒక నెల రోజులు గడువు పెంచాలని అప్సా రాష్ట్ర కార్యవర్గం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఇటీవల ప్రభుత్వం ఫార్మ్ 1 విడుదల చేసి ప్రైవేట్ పాఠశాలల పూర్తి వివరాలు ఆన్లైన్‌లో ఈ నెల 31వ తేది లోగా పంపించాలని సూచించారు. అయితే పంపించాల్సిన వివరాలలో కొన్ని వాటిపై అభ్యంతరాలు వున్న దృష్ట్యా ఒక నెలరోజులు పాటు గడువు పెంచాలని కోరుతూ సోమవారం మంత్రికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అప్సా గౌరవ అధ్యక్షుడు మెట్ట జనార్ధన్, రాష్ట్ర ఫైనాన్షియల్ సెక్రటరీ పి.భాస్కరరావు, అప్పలనాయుడు తదితరులున్నారు.

భక్తులకు అన్నప్రసాద వితరణ

విశాలాంధ్ర - పెదగంట్యాడ: స్టీల్‌ప్లాంట్ వద్ద అతి పురాతన శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం మాస శివరాత్రి సంద ర్భంగా పంచామృతా భిషేకాలు చేశారు. ఆలయ ఆవరణలో గల శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి, శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి, ఆంజనేయ స్వామి, గాయత్రి మాత, నవ గ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేసి భక్తులు పూజలు చేశారు. అనం తరం ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భద్రునాయక్, యేల్లేటి శ్రీనివాసరావు, ధర్మాల కనకరెడ్డి, నడుపూరు శ్రీనివాస్ సురేంద్ర, చీకటి శ్రీనివాస్, నాగభూషణం, శశిభూషణరావు, గణేష్, నరసింహరాజు, అన్నవ రాజు, సుధాకర్, కామేశ్వరరావు, ఆలయ అర్చకులు నాగేశ్వర శర్మ, మహాదేవ్, సిఇడి ఏజీఎం పెములూరి రమేష్ బాబు పాల్గొన్నారు.

నారా లోకేష్ బాబు కార్యక్రమానికి తరలిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర - పెదగంట్యాడ: వ్యక్తిగత పని మీద విశాఖ నగరానికి విచ్చేసిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు, విద్యా, ఐటీ మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ బాబుని కలిసేందుకు పెదగంట్యాడ టీడీపీ శ్రేణులు తరలివెళ్లారు. టీడీపీ శ్రేణులు పెద గంట్యాడ సెంటరు నుండి ర్యాలీగా బయలుదేరి వెళ్లాయి. 75వ వార్డు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి జెండా ఊపి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ నియోజక వర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి, 75వ వార్డు అధ్యక్ష, కార్యదర్శులు నమ్మి అప్పారావు, దొమ్మేటి పెరుమాళ్, ఇతర నాయకులు ములకలపల్లి పెంటయ్య, టేకేటి అప్పారావు, నంబారు సింహాద్రి, మొల్లి సన్నీ, మొల్లి అప్పారావు,మొల్లి సోము నాయుడు,మొల్లి అప్పల నాయుడు, పులి శ్రీరామ రెడ్డి, టేకేటి పెంటయ్య, నీలాపు అప్పల రెడ్డి, పెద పూడి అప్పల స్వామి, బొంగు రాజు మొల్లి రమణ, ఏళ్లాజీ రావు, పులి పెరుమాళ్ రెడ్డి, రాజు భాయ్, ఉరుకుటి అప్పల రాజు,ముద్దుర్తి శ్రీరామ మూర్తి, దొమ్మేటి సోము నాయుడు, దొమ్మేటి నాగ రాజు, స్వామి, నామాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కూటమి చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి

ఉత్తరాంధ్ర ప్రజాప్రతినిధులతో మంత్రి నారా లోకేష్ సమావేశం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఉత్తరాంధ్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ఇంటింటికి వెళ్లి నేతలు వివరించాలని విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖ టీడీపీ కార్యాలయంలో అందుబాటులో ఉన్న ఉత్తరాంధ్ర ప్రజాప్రతినిధులు, నాయకులతో లోకేష్ సమావేశమయ్యారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలతో పాటు సంస్థాగత అంశాలపై దాదాపు రెండున్నర గంటల పాటు చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీలను బలోపేతం చేయడంపై నేతలు దృష్టిసారించాలన్నారు. కోటికి పైగా సభ్యత్వ నమోదుతో టీడీపీ చరిత్ర సృష్టించిందని, కార్యకర్తలకు అన్ని విధాల అండగా నిలవాలన్నారు. పార్టీ వల్లే నేను యువగళం పాదయాత్ర చేయగలిగానని, ఏపీ అభివృద్ధికి ప్రధాని మోడీ సహకరిస్తున్నారన్నారు. ఎన్డీయే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా కసి ఉండాలని, ప్రతి అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి లోకేష్ నేతలకు దిశానిర్దేశం చేశారు. రైల్వే జోన్, విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యలు 7 నెలల్లోనే పరిష్కరించామని, అనేక ఐటి కంపెనీలు, పరిశ్రమలు తీసుకొస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు, విశాఖ ఎంపీ శ్రీ భరత్, ఉతరాంధ్ర జిల్లాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సోములుకు "ఎన్టీఆర్" సినీ వజ్రోత్సవ పురస్కారం

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 92వ వార్డు పద్మనాభ నగర్ గ్రామానికి చెందిన నందవరపు సోములు ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ పురస్కారం అందుకున్నారు. డాక్టర్ నందమూరి తారక రామారావు సినీ వజ్రోత్సవ వేడుకలు శ్రీ దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ, విశాఖ రత్న కళాపరిషత్ వారు విశాఖపట్నం పౌర గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్‌చే అభినందనలు అందుకున్న విశాఖ తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు నందవరపు సోములకు ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ పురస్కారం నగర ప్రముఖుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు.

రాజ్యాంగ లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

విశాలాంధ్ర - మల్కాపురం: రాజ్యాంగ లక్ష్యాలైన సార్వభౌమాధికారం, సామ్యవాదం, లౌకిక తత్వం, ప్రజాస్వామ్యం, గణతంత్రత, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, వ్యక్తి ఆత్మగౌరవం, దేశ ఐక్యత మొదలైన వాటిని సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న రాజ్యాంగ పరిరక్షణలో యువత పాత్ర అనే సదస్సు ముగింపు సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎవరు ఏ వృత్తిలో ఉన్నప్పటికీ అంతా రాజ్యాంగ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని అన్నారు. గత 75

సంవత్సరాలలో మహిళల జీవితంలో, అట్టడుగు వర్గాల అభివృద్ధిలో ఎంతో మార్పు కనబడిందని, అతి సామాన్యులు కూడా అత్యున్నత పదవులను అలంకరించగలిగే అవకాశం ఏర్పడిందని అన్నారు. సదస్సుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అధ్యక్షత వహించారు. సమావేశంలో అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు. అనంతరం సదస్సులో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు.

పర్యావరణహిత కట్టడాలకు ప్రాధాన్యతనివ్వాలి

విశాలాంధ్ర - మధురవాడ: భవన నిర్మాణ రంగంలో అనవసర వ్యయాన్ని తగ్గించడంతో పాటు సహజ సిద్ధమైన నిర్మాణ సామగ్రిని ఉపయోగిస్తూ పర్యావరణ హిత కట్టడాలకు ప్రాధాన్యతనివ్వాలని బెంగళూరుకు చెందిన బయోమ్ ఎన్విరాన్‌మెంటల్ సొల్యూషన్స్ వ్యవస్థాపకురాలు, ప్రముఖ ఆర్కిటెక్ట్ చిత్ర విశ్వనాథ్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన వర్క్‌షాప్‌లో ఆమె పాల్గొని ప్రసంగించారు. భారత్‌తో సహ నైజీరియ వంటి దేశాలలో తాము దాదాపు 700 కు పైగా భవనాలను కేవలం మట్టితో నిర్మించామని దాని వల్ల నిర్మాణ వ్యయం తగ్గడంతో పాటు పర్యావరణ కట్టడాలుగా అవి గుర్తింపు పొందాయని ఆమె తెలిపారు. ఇంటి నిర్మాణం జరిగే సమయంలో అక్కడి నేలతో పాటు నీటి వనరుల లభ్యత, గాలి, వెలుతురు వంటివి పరిగణలోకి తీసుకుని నిర్మాణం చేపట్టడం వల్ల పర్యావరణానికి హని కలగని విధంగా కట్టడాలు పూర్తి చేయవచ్చునన్నారు. వాన నీటి సంరక్షణ పద్ధతులను, ప్రకృతి వనరులను విరివిగా నిర్మాణంలో వాడటం ద్వారా దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయన్నారు. తాము నిర్మించిన ఈ తరహ భవనాలలో ఫ్యాన్‌లు, ఎసిలు వాడనవసరం ఉండదని సహజ సిద్ధమైన గాలి వెలుతురుతో పాటు చల్లదనం ఉంటుందన్నారు. ఆర్కిటెక్ట్‌లు కార్బన్ ఫుట్‌ప్రింట్ తగ్గించేలా నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె సూచించారు. కార్యక్రమానికి స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డీన్ వీభూతి సత్యదేవ్ అధ్యక్షత వహించారు.

పర్యాటకంగా అనుకున్న స్థాయిలో అభివృద్ధి జరగలేదు

రాష్ట్ర సభాపతి అయ్యన్నపాత్రుడు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: రాష్ట్రంలో టూరిజంను అనుకున్న స్థాయిలో డెవలప్ చేయకపోవడం విచారకరమని రాష్ట్ర సభాపతి అయ్యన్నపాత్రుడు అన్నారు. స్థానిక హోటల్లో జరిగిన పర్యాటక శాఖ ప్రాంతీయ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పర్యాటక శాఖలో పెట్టుబడులు పెట్టేవారికి ఆటంకాలు లేకుండా చూడాలని తెలిపారు. ఏపీ టూరిజంకు అజయ్ జైన్ రూపంలో మంచి సెక్రటరీ వచ్చారని భావిస్తున్నానన్నారు. నర్సీపట్నం సమీపంలో లమ్మసింగికి వేలాదిగా పర్యాటకులు వస్తున్నారని, కనీస సౌకర్యాలు లేకపోవడం శోచనీయం అన్నారు. లమ్మసింగి లాంటి ప్రాంతాల్లో వసతి సౌకర్యం కల్పించాలని మంత్రి దుర్గేష్‌ను కోరారు. పాడేరు అమ్మవారి దేవాలయాన్ని, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పార్కును, పురాతన బొజ్జన్నకొండను మరింత వృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జర్మనీ మాదిరిగా విశాఖలోని ఆర్కే బీచ్ నుండి భీమిలి బీచ్ వరకు చిన్న చిన్న హట్స్ వేయాలని కోరారు. 1(17) చట్ట ప్రకారం ట్రైబల్ ఏరియాలో ఇన్వెస్ట్ మెంట్స్ ట్రైబల్సే చేయాలి... కానీ అంత ఇన్వెస్ట్‌మెంట్ ట్రైబల్స్ చేయగలరా అని ప్రశ్నించారు. సడలింపులు ఇస్తే ఇన్వెస్టర్లు ముందుకు వస్తారన్నారు. యాక్ట్‌లో మార్పులు తీసుకురావాల్సి వస్తే అధికారులు సంబంధిత చట్టంపై అధ్యయనం చేయాలన్నారు. యారాడ సమీపంలో అద్భుతమైన బీచ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అక్కడ రిసార్ట్స్‌లు కట్టాలని తెలిపారు. ఇన్వెస్టర్లకు సకాలంలో అనుమతులు జారీ చేయాలని కలెక్టర్లు, ఏపీటీడీసీ అధికారులను ఆదేశించారు. విశాఖ ఉత్సవ్ లాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. స్థానికంగా టెంపుల్ టూరిజాన్ని డెవలప్ చేయాలన్నారు. మంత్రి కందుల దుర్గేష్ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని తపనపడుతున్నారని స్పీకర్ అయన్నపాత్రుడు తెలిపారు.

డిగ్రీ కళాశాలలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవం

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి ఎస్వీఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత ప్రభుత్వం కేంద్ర యువజన క్రీడల మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బుచ్చిరాజు విచ్చేసి మాట్లాడారు. యువత రోడ్డు ప్రమాదాల మీద అప్రమత్తంగా ఉండాలని కోరారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు రోడ్డు భద్రతకు సంబంధించిన విషయాలను వివరించారు. కార్యక్రమంలో సమస్రయ ఫౌండేషన్ ఫౌండర్ లీలాప్రసాద్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సహదేవుడు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ బి.ప్రసాదరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.అప్పలనాయుడు పాల్గొన్నారు.

తర్లువాడలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం తర్లువాడ పంచాయతీలో సోమవారం ఉచిత పశు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. స్థానిక సర్పంచ్ బిఆర్‌బి నాయుడు స్థానిక నాయకులు హాజరై ఈ సందర్భంగా గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పాడి రైతులు ఈ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆరోగ్య శిబిరంలో 25 పశువుల్ని తనిఖీ చేసి 40 లేగ దూడల కు నట్టల నివారణ మందులు అందించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ పి.అనిల్ కుమార్, పశు వైద్య సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో వైసీపీ ఖాళీ....?

సైకిల్ ఎక్కనున్న ముగ్గురు ఎంపీటీసీలు
అదే బాటలో సర్పంచులు
వారితో పాటు కొందరు సీనియర్ నాయకులు

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలంలో వైసీపీ పరిస్థితి రోజురోజుకి క్షీణించిపోతుంది. ముఖ్య నాయకులు కొంతమంది ఎన్నికలకు ముందే ఆ పార్టీని వీడి టీడీపీ కొందరు, జనసేన పార్టీలో మిగతావారు జాయిన్ అయ్యారు. ఇంకొంతమంది వైసీపీలో ఉన్నప్పటికీ ముఖ్యమైన సమావేశాలకు హాజరు కాకపోవడం, పెద్దల ఫోన్లకు స్పందించక పోవడం ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. భీమిలి నియోజకవర్గంలో పార్టీ ఓడిపోయిన తర్వాత మాజీ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ ఇటీవలే పార్టీకి సభ్యత్వానికి రాజీనామా చేశారు. దాంతో పార్టీ నాయకులు నిరాశ చెందారు. వైసీపీ అధిష్టానం మంచి ఇన్చార్జిను నియమించినట్లయితే కొంతమేర నాయకులకు అండగా ఉంటుందని ఉద్దేశంతో ఇటీవల భీమిలి జడ్పీటీసీ సభ్యులు చిన్న శ్రీనును నియమించారు. ఇన్చార్జిగా పదవి బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే నియోజకవర్గంలోనే మంచి పట్టున్న ఆనందపురం మండలంలోని వైసీపీ ఎంపీటీసీలు, సర్పంచులు, కొందరు ముఖ్య నాయకులు, పార్టీని వీడుతున్నట్లు సమాచారం రావడం చాలా పెద్ద ఎదురుదెబ్బగా తెలుస్తుంది. దానికి తోడు ఎన్డీఏ కూటమిలో భాగంగా టీడీపీ, జనసేన, భారతీయ జనతా పార్టీ, అధికారం చేపట్టినప్పటి నుండి వైసీపీ పార్టీకి గడ్డుకాలం ఏర్పడింది. అధికారం లేని పార్టీలో ఇమడలేక పెద్ద నాయకుల మాటలకు ఎదురు చెప్పలేక కొంతమంది ఎంపీటీసీలు, సర్పంచులు సతమతం అవుతున్నారు. అందువల్ల ఆనందపురం మండలంలో ముగ్గురు ఎంపీటీసీలు, వారి బాటలోనే సర్పంచులు, ముఖ్య నాయకులు భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సమక్షంలో పార్టీలో చేరుతారని ఊహగానాలు అయితే బలంగా వినిపిస్తున్నాయి. కొంతమంది టీడీపీ ముఖ్య నాయకులతో ఈ విషయాన్ని చెప్పినట్లు సమాచారం. ఏదేమైనా ప్రస్తుత వైసిపి పార్టీకి అధికారం లేదు కనుక, అధికారం ఉన్న పార్టీలో చేరితే వారి పనులు సులభంగా అవుతాయని, అలాగే ప్రధాన నాయకులను కలిసే అవకాశాలు ఏర్పడతాయని వీళ్ళలో కొందరి భావన. అయినప్పటికీ ఈ విషయంపై మండల వైసీపీ నాయకులు ఎలా స్పందిస్తారో చూడాలి.

గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కారాల కమీషన్, 1వ ఫ్లోర్, సాయి టవర్స్, అశోక్ నగర్, కానూరు, విజయవాడ
ఎఫ్.ఏ.నెం.188/2024 ఇన్ సి.సి. నెం.98/2022
(జిల్లా వినియోగదారుల కమీషన్, విశాఖపట్టణం)
బిట్వీన్:
స్టార్ హెల్త్ అండ్ ఎలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ మరియు ఇంకొకరు ... అప్పీలెంట్స్
మరియు
కొల్లూరు విశాల ... రెస్పాండెంట్
టు రెస్పాండెంట్:
కొల్లూరు విశాల, భర్త: శేషగిరిరావు, డోర్.నెం. 25-8-146, మహాత్మాగాంధీ రోడ్, విశాఖపట్నం - 530 001.
పై అప్పీలునందు అప్పీలెంట్స్, రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు ద్వారా నోటీసు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీయొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టువారు ది.24-02-2025వ తేదీకి అప్పీలును వాయిదా వేసియున్నారు. కావున మీరు ది.24-02-2025వ తేదీన ఉ.10.30 గం.లకు పైకోర్టువారి ఎదుట స్వయముగా హాజరై ఆక్షేపణలు ఉన్నచో తెలుపుకోవలయును. లేనియెడల సదరు అప్పీలును మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది. 24-02-2025.
// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం //
D. RAVI KIRAN, ADVOCATE
Flat No: TF-1. Surya Apartments,
Fortune Murail Park Lane,
Revenue Colonly, Moghalrajpuram,
VIJAYAWADA-520 010, A.P.
Mobile No: 94401 57690

జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కు 58 వినతులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కు 58 వినతులు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని పాత సమావేశ మందిరంలో జివిఎంసి అదనపు కమీషనరు డి.వి.రమణమూర్తితో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 58 అర్జీలు/ ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 09, 3వ జోన్ కు 11, 4వ జోన్ కు 05, 5వ జోన్ కు 05, 6వ జోనుకు 11, 8వ జోన్ కు 10, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 07 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ అండ్ అకౌంట్సు విభాగమునకు 01, రెవెన్యూ విభాగమునకు 05, ప్రజారోగ్య విభాగమునకు 03, పట్టణ ప్రణాళిక విభాగమునకు 35, ఇంజినీరింగు విభాగమునకు 09, మొక్కల విభాగానికి 01, యు.సి.డి విభాగానికి 04 కలిపి మొత్తంగా 58 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనరు మాట్లాడుతూ ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగా ధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను అదనపు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ పి.శివప్రసాద రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి.నరేష్ కుమార్, చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకరరావు, ఎ ఒ ఎఫ్ ఏ మల్లికాంబ, అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఆదినారాయణ రావు, డి.సి.ఆర్. ఎస్.శ్రీనివాస్, డిడిహెచ్ ఎం.దామోదర్ రావు, అందరు పర్యవేక్షక ఇంజనీర్లు, యుసిడి-పి.ఒ. డి.లక్ష్మి, సివిఒ డా.ఎన్.కిషోర్, బయాలజిస్టు సాంబమూర్తి స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, ఆర్.ఎఫ్.ఒ. హనుమంతరావు పాల్గొన్నారు.

యువగళంతో రాష్ట్రంలో పెనుమార్పులకు శ్రీకారం

టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

విశాలాంధ్ర - భీమిలి: వైసీపీ అరాచక పాలనపై సమరశంఖం పూరించి చేపట్టిన నారా లోకేష్ పాదయాత్ర రాష్ట్రంలో రాజకీయ పెనుమార్పులకు శ్రీకారం చుట్టిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, రాష్ట్ర ఐటీ శాఖామంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టి నేటికి రెండేళ్ళు పూర్తయిన సందర్భంగా గంటా నూకరాజు భీమిలి టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 2023 జనవరి 27వ తేదీన చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో చేపట్టిన పాదయాత్ర 11 ఉమ్మడి జిల్లాల్లో, 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 2097 గ్రామాల మీదుగా, 226 రోజులపాటు, 3,132 కిలోమీటర్లు సాగిన పాదయాత్ర దేశంలోనే ఒక సంచలమని అన్నారు. యువగళం సాగిన 97 అసెంబ్లీ నియోజకవర్గంలో 90 చోట్ల కూటమి అభ్యర్థులు గెలిచారంటే పాదయాత్ర ప్రభావం ఏ స్థాయిలో ఉందో అర్ధమవుతుందని అన్నారు. 226 రోజుల పాదయాత్రలో సుమారుగా కోటిన్నర మందిని లోకేష్ కలిశారని అన్నారు. లోకేష్ హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలిరోజే డిఎస్సీపై ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకం చేశారని అన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. తొలి ఏడు నెలల కాలంలో 6.33 లక్షల పెట్టుబడులు వివిధ పరిశ్రమల ద్వారా వచ్చి 4 లక్షల ఉద్యోగాలు కల్పించే విధంగా ప్రముఖ కంపెనీలతో ఒప్పందాలు కుదిరాయని అన్నారు. దటీజ్ లోకేష్, దటీజ్ కూటమి ప్రభుత్వమని గంటా నూకరాజు అన్నారు.

ప్రపంచ పికిల్‌బాల్ లీగ్‌లో హైదరాబాద్ సూపర్ స్టార్స్ విజయం

- ఉత్కంఠభరిత పోరులో పూణే యునైటెడ్ ఓటమి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ప్రపంచ పికిల్‌బాల్ లీగ్‌లో హైదరాబాద్ సూపర్ స్టార్స్ 4-1 తేడాతో పూణే యునైటెడ్‌పై విజయం సాధించింది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో పూణే ఓటమి చెందినప్పటికి వన్షిక్ కపాడియా గొప్ప ఆట తీరును ప్రదర్శించారు. ఈ మ్యాచ్‌లో పురుషుల సింగిల్స్‌లో పూణే యునైటెడ్‌కు చెందిన విలియం సోబెక్, హైదరాబాద్ తరపున మ్యాక్స్ ఫ్రీమాన్ తలపడ్డారు. సోబెక్ 2-9 తేడాతో వెనుకబడి ఉన్నప్పటికి, అద్భుత ఫోర్హాండ్‌తో స్కోర్‌ను 9-9కి సమం చేశారు. కానీ ఫ్రీమాన్ స్థిరమైన ఫోర్హాండ్లు, మెస్మరైజింగ్ స్ట్రోక్ ప్లే ద్వారా 22-17తో విజయాన్ని సొంతం చేసుకొని హైదరాబాద్‌కు తొలి లీడును అందించారు. మహిళల డబుల్స్‌లో హైదరాబాద్ జంట ఆధిపత్యం ప్రదర్శించి, 12-4 తేడాతో సులువుగా గెలిచారు. మహిళల సింగిల్స్ మ్యాచ్ వేగం, ఉత్కంఠతో సాగింది. పూణే తరపున మోలీ క్వాగ్స్, హైదరాబాద్ తరపున కారోలినా ఒవ్సారెక్ తలపడ్డారు. క్వాగ్స్‌కు వైద్య విరామం అవసరం కావడంతో మ్యాచ్ మధ్యలోనే ముగిసింది. దీంతో హైదరాబాద్ విజయాన్ని సొంతం చేసుకొని మ్యాచ్‌ను 2-2 స్కోర్‌కు సమం చేసింది. మిక్స్‌డ్ డబుల్స్ లో పూణే తరపున వన్షిక్ కపాడియా బ్రూక్ రెవ్యూల్టాతో జతకట్టి, హైదరాబాద్ తరపున రాస్ విటేకర్, అవా కవాటియోతో తలపడ్డారు. వన్షిక్ అద్భుత ప్రదర్శన చేయడం చేసినప్పటికి హైదరాబాద్ జంట 13-9 తేడాతో విజయం సాధించి 3-2 తేడాతో మ్యాచ్‌ను గెలిచింది. హైదరాబాద్ సూపర్ స్టార్స్ తమ కోచ్ జానీ నాయకత్వంలో సీజన్‌లో తమ మొదటి విజయాన్ని సాధించారు.

బిజెపి నూతన అధ్యక్షుడికి అభినందనలు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఎన్నుకోబడిన పరశురామరాజుని దుశ్శాలువాతో మైనార్టీ మోర్చా కమిటీ సత్కరించింది. భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం మైనార్టీ మోర్చ కమిటీ సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రామరాజు మాట్లాడుతూ మైనారిటీ మోర్చాను మరింత బలోపేతం

చేయాలని అన్నారు. మైనార్టీ మోర్చ అధ్యక్షులు తిరుకోటి భారతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మైనారిటీ మోర్చాను క్షేత్ర స్థాయిలో బలోపేతం చేస్తామన్నారు. కార్యకర్తలను కలుపుకొని వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు టి.ప్రదీప్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, హ్యూమన్ రైట్స్ కమిటీ సభ్యులు సిహెచ్ రాజబాబు, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

అనిల్ నీరుకొండ హాస్పిటల్‌లో అరుదైన చికిత్స

విశాలాంధ్ర - భీమిలి: ఒడిశ్వా మల్కాన్‌గిరి జిల్లా మతం దనై (33)కు సంగివలసకు చెందిన అనిట్స్ వైద్యులు అరుదైన చికిత్స అందించారు. ఆమె కడుపులో పెద్ద కణితి ఉన్నట్లు గుర్తించి అది ప్లీహముగా నిర్ధారించారు. ఇంత పెద్ద ప్లీహము కలిగి ఉండడం అరుదయిన సంఘటనగా భావించి ఆపరేషన్ చేయాలని



నిర్ధారించారు. రోగికి రక్తం తక్కువగా ఉండడంతో మూడు సీసాల రక్తం ఎక్కించి అతి క్లిష్టమైన ఆపరేషన్‌ను మూడు గంటల సేపు చేసి 7 కిలోల ప్లీహాన్ని డా. కే. రంజిత్ మనోహర్, డా. విద్యా సాగర్, డా. ప్రత్యుష, ఓటీ సిస్టర్ జ్యోతిల బృందం తొలగించారు. క్లిష్టమైన అనేస్తేషియాను డా. రాకేష్, డా. రాజేంద్ర ప్రసాద్, డా. అనీషా ఆధ్వర్యంలో అందజేశారు. డా. కే.రంజిత్ మనోహర్ బృం దాన్ని ,డా. రాకేష్ బృందాన్నిమరియు డా. కే.దుర్గ ప్రసాద్ (రేడియాలజీ)లను డీన్ డా. పి.వి.సుధాకర్ అభినందించారు. అదనపు మెడికల్ సూపరింటెండెంట్ డా. ప్రతిమ దేవి, మెడికల్ డైరెక్టర్ డా. కే.చెంచు రెడ్డి పాల్గొన్నారు.

మురళీకృష్ణ చిరస్మరణీయుడు

విశాలాంధ్ర - మల్కాపురం: స్నేహితుడు వారి మధ్య లేకపోయినా ఆయన చేసిన అవయవ దానంతో నలుగురికి ప్రాణదానం చేసి చిరస్మరణీయుడు అయ్యాడని పోర్ట్ పూర్వ విద్యార్థులు కొనియాడారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన ఉరుకూటి మురళీకృష్ణ అవయవాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. ఆయనను పోర్ట్ స్కూల్లో 1992 బ్యాచ్ పూర్వ విద్యార్థులు స్మరించుకుంటూ పేద విద్యార్థులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పేదవారికి వస్త్ర దానం చేశారు.

గెలాక్సీ ఎస్ 25 సిరీస్‌ను విడుదల చేసిన సామ్‌సంగ్

విశాలాంధ్ర- విశాఖపట్నం: భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్, వినియోగదారులు తమ తాజా గెలాక్సీ ఎస్ 25 అల్ట్రా, గెలాక్సీ ఎస్ 25 ప్లస్ మరియు గెలాక్సీ ఎస్ 25 స్మార్ట్‌ఫోన్‌లను ముందస్తు ఆర్డర్ చేయవచ్చని ప్రకటించింది. ఇవి సామ్‌సంగ్ ఇప్పటివరకు సృష్టించిన అత్యంత సహజమైన మరియు సందర్భోచిత మొబైల్ అనుభవాలతో నిజమైన ఏఐ కంపానియన్‌గా కొత్త ప్రమాణాన్ని నిర్దేశిస్తాయనీ సాంసంగ్ ప్రతినిధి వెల్లడించారు. గెలాక్సీ ఎస్25 సిరీస్ ఏఐ ఏజెంట్లు మరియు మల్టీమోడల్ సామర్థ్యాలను సజావుగా మిళితం చేయటం ద్వారా ప్రతి టచ్‌పాయింట్‌లో వినియోగదారులు అనుసంధానించే విధానాన్ని మార్చాలనే సామ్‌సంగ్ లక్ష్యంలో మొదటి అడుగును సూచిస్తుందన్నారు.

మూడవ ఎడిషన్‌ను ప్రారంభించిన రాయల్ బూమ్ బాక్స్

విశాలాంధ్ర- విశాఖపట్నం: లివింగ్ ఇట్ లార్జ్' యొక్క స్ఫూర్తిని సంబరం చేస్తూ, సీగ్రామ్ రాయల్ స్టాగ్ హైదరాబాద్, తెలంగాణాలో బౌల్డర్ హిల్స్ లో జనవరి 25న గొప్ప ప్రదర్శనతో రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ మూడవ ఎడిషన్ యొక్క ఎంతగానో ఊహించిన ప్రారంభాన్ని సూచించింది. ఇంతకు ముందు ఎడిషన్స్ యొక్క విజయాలు ఆధారంగా రూపొందించబడిన ఈ ఏడాది ఫెస్టివల్ ఉత్తమమైన మ్యూజిక్ మరియు గేమింగ్ వినోదాన్ని ఒక చోటకు తీసుకురావడం ద్వారా మరింతగా ఆధిక్యతను సంపాదించింది. భారతదేశపు అత్యంత విజయవంతులైన కళాకారుల ద్వారా పెర్ఫార్మెన్స్ లను అనుభవించడానికి వేలాది ఔత్సాహికులు ఒక చోట చేరడంతో ఈ సాయంత్రం అనూహ్యమైన ప్రతిస్పందనను రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ పొందింది. ఈ కార్యక్రమం ఉత్సాహవంతమైన మ్యూజిక్ , ఉల్లాసవంతమైన పెర్ఫార్మెన్స్ లు అందజేసింది.

5 లక్షల అమ్మకాలు దాటిన రాయల్ ఎన్‌ఫీల్డ్ హంటర్ 350

విశాలాంధ్ర - విశాఖపట్నం: మిడ్‌సైజ్ మోటార్‌సైకిల్ విభాగంలో ప్రపంచ అగ్రగామిగా కొనసాగుతున్న రాయల్ ఎన్‌ఫీల్డ్, తన కాంపాక్ట్, స్టైలిష్ రోడ్‌స్టర్ హంటర్ 350 ఇప్పుడు 500,000 విక్రయాల మైలురాయిని దాటిందని ప్రకటించింది. ఆగస్టు 2022లో విడుదలైన హంటర్, ప్రపంచవ్యాప్తంగా ఐదు లక్షల మంది సంతోషకరమైన యజమానులను కలిగి ఉన్న, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మోటార్‌సైకిల్ మోడళ్లలో ఒకటిగా నిలిచింది. పట్టణ అన్వేషకులు, నూతన తరం రైడర్ల కోసం తయారు చేసిన హంటర్ 350, రాయల్ ఎన్‌ఫీల్డ్ డీఎన్‌ఏతో చురుకుదనాన్ని, శైలిని, వినోదాన్ని మిళితం చేస్తుంది. దాని కూల్ స్టైలింగ్, డైనమిక్ పనితీరు మరియు ఆధునిక-రెట్రో ఆకర్షణతో, హంటర్ 350 నేటి యువ రైడర్లకు ప్రాధాన్యతనిచ్చే ఎంపిక.

ఇంటర్మీడియట్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర - తగరపువలస: భోగాపురం మండలానికి చెందిన ఓ విద్యార్థి (16) ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈమె తగరపువలసలో ఇంటర్మీడియట్ ఫస్టియర్ చదువుతుంది. ఆ అమ్మాయికి కుటుంబంలో సమస్యలు ఉండటం వల్ల తండ్రికి స్ట్రోక్ ఉండటం వల్ల అలాగే వాళ్ళ అమ్మకి కూడా అనారోగ్య సమస్యలు ఉండటం వల్ల అమ్మాయి తీవ్ర మనోవేదనకి గురై తగరపువలసలో ఉన్న గోస్తానీ బ్రిడ్జి మీద నుండి దూకేందుకు ప్రయత్నించగా వెంటనే స్నేహితులు గమనించి అమ్మాయిని కాపాడారు. విద్యార్థినిని ఇంటికి చేర్చారు. సీఐ ఆమె యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

సీతమ్మధార తహసిల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ప్రభుత్వం మారినా అధికారులు తప్పుడు పనులు చేయటం మానలేదని, సీతమ్మధార తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అక్రమాలకు పాల్పడ్డారని, వారిపై చర్యలు తీసుకోవాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్ చేశారు. ఇదే అంశమై ఆయన సోమవారం జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం వరిసాం గ్రామంలో 6 ఎకరాల 23 సెంట్లు భూమిని కాజేసేందుకు జరిగిన కుట్రలో.. సీతమ్మధార తహసిల్దార్ పాత్ర ఉందని ఆరోపించారు. ఈ ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్ (ఎఫ్.ఎం.సి) అప్లికేషన్ మరియు ఎఫిడవిట్ పై సతీ సావిత్రి సంతకం చేసినట్టుగా రామనేని వసంతలక్ష్మి దొంగ సంతకం (ఫోర్జరీ) చేసారన్నారు. ఇదే విషయమై తను సంతకం చేయలేదని, ఇందుకు కారకులైన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని సతీ సావిత్రి డిసెంబర్ 19న సీతమ్మధార ఎమ్మార్వో కు, డిసెంబర్ 23న జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారన్నారు. ఈ అంశంపై పూర్తి స్థాయి విచారణ జరిపించాల్సిందిగా భీమిలి ఆర్డీవోకు కలెక్టర్ ఆదేశించారన్నారు. అయితే భీమిలి ఆర్డిఓ అందుబాటులో లేకపోవడంతో ఇంచార్జ్ ఆర్డిఓ సుధా సాగర్ విచారణ ప్రారంభించారన్నారు. మొత్తం అంశాన్ని పరిశీలించేందుకు మూడు, నాలుగు వారాల వ్యవధి పడుతుందని సుధా సాగర్ ఒక నివేదిక తయారు చేసి డిసెంబర్ 28న కలెక్టర్‌కు పంపించారు. ఈ క్రమంలోనే జనవరి 6న సీతమ్మధార తహసిల్దార్ రమేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఒక తప్పుడు నివేదికను తయారు చేసి ఆర్డీవోకు అందజేశారు అన్నారు. అదే నివేదికను ఆర్డీవో.. ఎఫ్.ఎం.సీ ను రద్దు చేయమని జిల్లా కలెక్టర్ కు జనవరి 23న సిఫార్సు చేశారు. అయితే తమకు కావలసింది ఎఫ్.ఎం.సి రద్దు మాత్రమే కాదని.. ఫోర్జరీ సంతకాలు చేసేందుకు కుట్ర పన్నిన అందరి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

బీజేపీ కార్యాలయంలో సంవిధాన్ గౌరవ్ అభియాన్

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలంలోని వెల్లంకి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షురాలు పిల్లా విజయ అధ్యక్షతన సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా విశాఖ జిల్లా కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్ పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్‌ని కాంగ్రెస్ పార్టీ అగౌరవపరిచిందని మహిళా సాధికారత కల్పించగలిగే ఒక చట్టం ముసాయిదా బిల్లును బాబాసాహెబ్ అంబేద్కర్ తయారు చేశారు కానీ ఈ బిల్లును కాంగ్రెస్ పార్టీ పాస్ చేయలేదన్నారు. ఈ కారణంగా 1951 వ సంవత్సరంలో అంబేద్కర్ నెహ్రూ మంత్రివర్గం నుండి రాజీనామా చేశారని, జమ్మూ కాశ్మీర్లో ఆర్టికల్ 370 అమలు చేసే విషయంలో కూడా అంబేద్కర్ చేసిన హెచ్చరికలను కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదన్నారు. బిజెపి బలపరిచిన ప్రభుత్వం 1990లో సంవత్సరంలో భారతరత్నతో సత్కరించిందని, అంతేకాకుండా పార్లమెంట్లో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేశారని, బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితంలో ముడిపడి ఉన్న ఐదు స్థలాలను బిజెపి పంచతంత్ర అనే పేరుతో అభివృద్ధి చేసిందని, వాటిలో జన్మస్థలంనకు శిక్ష భూమి లండన్ దీక్ష భూమి నాగపూర్ మహాపరినిర్వాన్ భూమి ఢిల్లీ. చైత్య భూమి ముంబైలలో ఉన్నాయన్నారు. ఈ ప్రాంతాలు ఆయన యొక్క స్మృతులు భావాలను సంరక్షిస్తూ ఉంటాయన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం దేశం నిర్మాణంలో భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ కృషి సహకారానికి గుర్తింపుగా ఆయన 125వ జయంతి సందర్భంగా 125 రుపాయలు, 10 రూపాయల నాణేలను విడుదల చేయడం జరిగిందని, అంతే కాకుండా అంబేద్కర్‌ను అన్నివేళలా ఎల్లప్పుడూ గౌరవించే పార్టీ దేశంలో కేవలం భారతీయ జనతా పార్టీ అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి అనందపురం మండల మాజీ అధ్యక్షులు మీసాల రాము నాయుడు,బిజెపి నాయకులు బోర శ్రీను,మాదబత్తుల బుజ్జి,బంక సీతంనాయుడు అడ్డూరు సురేష్, డి.పి.జె.ఎస్.వెంకట రత్నం పిల్లా సూర్యనారాయణ డి.సుధాకర్ వర్మ మల్లారపుకృష్ణ సీపనసరిత ,అడ్డూరు ఆనంద్,నిమ్మకాయల అప్పల రాజు,పండా సంతోష్, చింతలపూడి శ్రీనివాసరావు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 264 విజ్ఞప్తులు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను వెంటనే ఓపెన్ చేసి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ జిల్లా అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. లిప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌తో పాటు.... జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జీవిఎంసి అడిషనల్ కమిషనర్ వర్మ, హౌసింగ్ పి డి సత్తిబాబు వినతులు స్వీకరించారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 264 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 130 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 15, జీవీఎంసీ సంబంధించి 59 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 60 వినతులు వచ్చాయి. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన ఎబివిపి 43వ మహా సభలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభలు విజయవంతంగా ముగిసాయని ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి యాగంటి వెంకట గోపి అన్నారు. సోమవారం విజేఫ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనవరి 24 25 26 ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్ లో విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి దాదాపు 900 మంది ప్రతినిధులు పాల్గొన్నారు మొదటిరోజు ఉద్ఘాటన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కాంటినెంటల్ కాఫీ అధినేత శ్రీ చల్లా రాజేంద్రప్రసాద్ గారు మరియు విశిష్ట అతిథిగా ప్రముఖ భారత మాజీ క్రికెటర్ అంబటి రాయుడు గారు పాల్గొన్నారు ప్రతిష్ట ఏబీవీపీ ప్రతిష్టాత్మకంగా ఇస్తున్నటువంటి శ్రీ జనమంచి గౌరీ శంకర్ యువ పురస్కారం గ్రహీత శ్రీమతి సయ్యద్ షహనాజ్ గారికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ప్రముఖ సినీ నటులు శ్రీ శ్రీకాంత్ గారు ప్రధానం చేయడం జరిగింది. ఏబీవీపీ మాత్రమే దేశభక్తిని దైవభక్తిని విద్యార్థులలో నింపి దేశానికి సమర్థవంతమైన నాయకులను అందిస్తుందని శ్రీకాంత్ గారు అన్నారు. ఈ రాష్ట్ర మహాసభలలో రాష్ట్ర స్థితి మరియు విద్యా స్థితులపై తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు కిరణ్, విశాఖ జిల్లా కన్వీనర్ నితిన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి హరిచంద్రిక ప్రీతి పాల్గొన్నారు.

అనధికార లే అవుట్లలో స్థలాలు కొనొద్దు

వీఎంఆర్డీఏ చైర్ పర్సన్ ఎంవి ప్రణవ్ గోపాల్

విశాలాంధ్ర - విశాఖ : సగటు మధ్య తరగతి మనిషి జీవిత కాలం కష్టపడి కూడబెట్టిన సొమ్ముతో అనధికార లేఅవుట్లల్లో నివాస స్థలాలు కొని తరువాత ఇబ్బందులు పడేకంటే వీఎంఆర్డీఏ అప్రూవ్డ్ స్థలాలు కొనాలని వీఎంఆర్డీఏ చైర్ పర్సన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన "ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్" లేఅవుట్లలో మధ్య తరగతి ప్రజలకు 150, 200, 240 చదరపు గజాల విస్తీర్ణంలో విశాఖ జిల్లా రామవరం, పాలవలస, గంగసాని అగ్రహారం, అనకాపల్లి జిల్లా అడ్డూరు, విజయనగరం జిల్లా గరివిడిల్లో అన్ని మౌలిక వసతులతో, అందుబాటు ధరల్లో నివాసం స్థలాలు లభ్యమవుతున్నాయన్నారు.